క్లుప్తంగా

వేడుకగా అమ్మవారి ఆస్థానం



తిరుచ్చి వాహనంపై కొలువుదీరిన శ్రీ వేదవల్లితాయారు

పిచ్చాటూరు: నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో పంగుణోత్తర ఉత్సవాన్ని బుధవారం వేడుకగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం శ్రీ వేదవల్లితాయార్లకు అర్చకులు పంచతీర్థాలతో అభిషేకించి విశేష అలంకరణలు చేశారు. సాయంత్రం అమ్మవారికి ఆస్థానం నిర్వహించిన అనంతరం తిరుచ్చిపై ఆశీనులు చేసి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఏర్పాట్లను షరాబు ఉదయకుమార్, ప్రధాన అర్చకులు నాగరాజభట్టాచార్యులు పర్యవేక్షించారు.

శ్రీపల్లికొండేశ్వరాలయంలో సీసీ కెమెరాలు



సీసీ కెమెరాల పరికరాలను పరిశీలిస్తున్న సీఐ, చైర్మన్

పిచ్చాటూరు: సురుటపల్లిలో వెలసిన మంగళాదేవి సమేత పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీరెడ్డి తెలిపారు. ఆలయానికి కొత్తగా సమకూర్చిన సీసీ కెమెరాల పరికరాలను బుధవారం సత్యవేడు సీఐ శివకుమార్ రెడ్డి పరిశీలించారు.

సేవలు అభినందనీయం



శ్రీనివాసులును సత్కరిస్తున్న డీఎస్పీ

వరదయ్యపాళెం: విధి నిర్వహణలో శ్రీసిటీ హైటెక్ పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాసులు సేవలు అభినందనీయమని డీఎస్పీ జగదీష్‌నాయక్ తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఆయనను బుధవారం పోలీస్ సిబ్బంది, స్థానికులు అభినందించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సీఐ భాస్కర్, ఎస్ఐ ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ నేత సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నూతన సీఐగా భాస్కర్..



శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్‌కు నూతన సీఐగా భాస్కర్ నియమితులయ్యారు. తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

నిత్యాన్నదానానికి విరాళం



విరాళమిస్తున్న హైదరాబాద్‌కు చెందిన రమణమ్మ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు బుధవారం విరాళం అందజేశారు. కేరళకు చెందిన మాధవ్ హరీష్ రూ.10వేలు, హైదరాబాద్‌కు చెందిన రమణమ్మ రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును ఆలయ సహాయ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక పింఛన్ల పంపిణీ



పింఛన్ నగదును అందజేస్తున్న శివయ్య

ఏర్పేడు: స్థానిక సచివాలయ పరిధిలోని క్లస్టర్-4లో లబ్ధిదారులకు బుధవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో సోమవారం పింఛన్ల పంపిణీ. ఉదయం 5 గంటలకు క్లస్టర్ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వలంటీర్ అరుణ, గృహ సారథులు సుబ్రమణ్యంరెడ్డి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడపగడపకూ మన ప్రభుత్వం

ఏర్పేడు: మండలంలోని చెల్లూరు పంచాయతీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, ఎంపీడీఓ గిడ్డయ్య బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. చెల్లూరు పంచాయతీ పరిధిలోని చెల్లూరు, ఎస్టీ, ఎస్సీ కాలనీల్లో మధ్యాహ్నం ఉంటుందని చెప్పారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు.

7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'



నీరువాయిలో అవగాహన కల్పిస్తున్న సుమన్

పిచ్చాటూరు: ఈ నెల 7 నుంచి నిర్వహించే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కీళపూడి సచివాలయ పరిధిలోని నీరువాయిలో జరిగిన వలంటీర్లు, గృహసారథుల అవగాహన సమావేశంలో సుమన్ పాల్గొని ప్రసంగించారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడతో పాటు మన ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడాను తెలపడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అంతకు ముందు డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి సుమన్ నివాళులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. ముడియూరు, వెంగళత్తూరు సచివాలయ పరిధిలో అవగాహన సమావేశం నిర్వహించారు. నీరువాయి యువత క్రికెట్ కిట్ కొనుగోలుకు సుమన్ రూ.30 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు సభలో ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, విద్యార్థి విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేంద్ర, వైస్ ఎంపీపీ నాగభూషణమ్మ, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, నాయకులు మోహన్, పాల పద్మనాభం, కిరణ్‌కుమార్, చలపతిరాజు, చెంగల్రాయ రెడ్డి, రెడ్డివారి లోకేష్ రెడ్డి, వెంకటేష్, సుబ్రమణ్యం రెడ్డి, గోవిందస్వామి, శేఖర్, అన్బు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌పై అవగాహన సమావేశం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వెస్టు వరత్తూరు గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు జగనన్నే మా భవిష్యత్‌పై బుధవారం జేసీఎస్ మండల కన్వీనర్ జయచంద్రనాయుడు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైఎస్సార్‌సీపీ కార్మిక విభాగం కార్యదర్శి తిరుమర్ల రవిరెడ్డి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చేందుకు గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వల్లంటీర్లు ఐకమత్యంగా పనిచేయాలని పిలుపునిచారు. సర్పంచ్ సుప్రియ, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఉగ్గుమూడి గురునాథం, గ్రామ సచివాలయ కనీ్వనర్ రమేష్‌నాయుడు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గురవయ్య, నేతలు బాలశేఖర్, హేమంత్, దశకుమార్ పాల్గొన్నారు.

వైభవంగా పంగుణోత్తర ఉత్సవం



ఊరేగింపులో ఉభయ నాంచారుల సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామితో పద్మావతీ అమ్మవారు

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పద్మావతీ పరిణయోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో రాత్రి భోగశ్రీనివాసునికి ఏకాంత సేవ నిర్వహించారు. క్షీరసాగరాన్ని దేవ, దానవులు మధించినపుడు ఉద్భవించిన లక్ష్మీఅమ్మవారిని మహావిష్ణువు వివాహమాడిన తమిళ పంగుణి నెల ఉత్తరా నక్షత్రం రోజున పరిణయోత్సవాన్ని నారాయణవనంలో నిర్వహిస్తారు. పద్మావతీ అమ్మవారు వేంకటేశ్వరస్వామితో కొలువైఉన్న నారాయణవనంలో ఏడు రోజుల పాటు నిర్వహించే పంగుణోత్తర ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఉదయం 10.30 గంటలకు వెంకన్నకు పద్మావతీ సమేత ఉభయ దేవేరులతో సర్కారు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం కైంకర్యాలను అందుకున్న స్వామి వారు తిరుచ్చి వాహనంపై శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో మాడవీధుల్లో ఊరేగారు. అనంతరం కల్యాణ వెంకన్న ఉత్సవ మూర్తులతో ఆలయ ప్రాకారంలో పద్మావతీ అమ్మవారితో మాల మార్పిడితో పరిణయోత్సవాన్ని పూర్తి చేసిన అర్చకులు ఆస్థానం నిర్వహించి ప్రత్యేక పూజలను చేశారు. రాత్రి 9 గంటలకు భోగశ్రీనివాసుడు పద్మావతీ అమ్మవారి సన్నిధికి మేళతాళాలతో వేంచేశారు. ఏకాంత సేవలో స్వామిని దర్శించుకున్న మహిళలకు రవిక, పసుపు, కుంకుమ, తాంబూలాలను దాతలు అందించారు. పంగుణోత్తర ఉత్సవంలో భాగంగా గురువారం ఉదయం ఆరు గంటలకు పద్మావతీ అమ్మవారి సన్నిధిలో అమ్మవారి సమేత భోగశ్రీనివాసుకునికి సుప్రభాత సేవను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరభట్టాచార్యులు తెలిపారు.

ప్రతిఒక్కరిలో నమ్మకాన్ని పెంచండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

నారాయణవనం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు బాధ్యతతో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పూర్తి చేసి నమ్మకాన్ని పెంచాలని జేసీఎం మండల కన్వీనర్ కోనేటి బాబు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని కొండలచెరువు, కీళగరం, ఎరికంబట్టు సచివాలయాలలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. దివాకర్‌రెడ్డి, బాబు మాట్లాడుతూ 7వ తేదీ నుంచి మండలంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలు ఎండగట్టి, జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాను ప్రతి గడపకు వెళ్లి వివరించాలని అన్నారు. డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సర్పంచ్‌లు నాగూరు, సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, రామూర్తి, ఎంపీటీసీ రవి, నేతలు పళణిరెడ్డి, ఏలుమలై, నటరాజరెడ్డి, అర్జున్‌రెడ్డి, గోపి, కుమార్, అశోక్, సారకాయలు, యుగంధర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ఏర్పేడు: మండలంలోని వికృతమాల వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి బుధవారం రాత్రి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు వికృతమాల సమీపంలోని స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

ముక్కంటి సేవలో పీఠాధిపతులు



ఆలయ ధ్వజస్తంభం వద్ద పీఠాధిపతులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం పలు ఆశ్రమాల పీఠాధిపతులు దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వారికి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా పౌర్ణమి పూజలు



పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం వైభవంగా పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు పలు రకాల అభిషేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరికోత పనుల్లో రైతులు బిజీబిజీ



వరిని ఒబ్బిళ్లు చేస్తున్న వరికోత యంత్రం

ఏర్పేడు: మండలంలోని గ్రామాల్లో రైతులు వరి కోత పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. సుమారు 8 వేల ఎకరాల్లో వరిని రైతులు సాగు చేశారు. ఈ ఏడాదిలో వర్షాలు బాగా కురవడంతో చెరువుల్లో ఇప్పటి వరకు పుష్కలంగా నీరు ఉంది. దీని వల్ల వరి పొలాల్లో తేమ శాతం ఎక్కువగా ఉంది. వాతావరణ మార్పులతో వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. టైరు వరికోత యంత్రాలు తేమలో వరిని ఒబ్బిళ్లు చేయలేవు. బెల్టు వరికోత యంత్రాలపై రైతులు ఆధారపడి ఒబ్బిళ్లు చేసుకోవాల్సి వస్తోంది. ఈ యంత్రానికి గంటకు.రూ.2,400 నుంచి 2,500 యజమానులు రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. దీంతో ఈ యంత్రాలకు ఇప్పుడు డిమాండ్ బాగా పెరిగింది.

జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ల ఆవిష్కరణ



కాసారంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): మండలంలోని కాసారం, గుండేలు గుంట, చోడవరం, చియ్యవరం, శివనాథపాళెం, చిట్టత్తూరు, కంచనపల్లి, పెద్దకన్నలి, బసవయ్యపాళెం సచివాలయాల్లో బుధవారం ×జగనన్నే మా భవిష్యత్¤ ×మా నమ్మకం నువ్వే జగన్¤ అనే పోస్టర్లను ఆవిష్కరించారు. వాటిని సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ద్వారా ఇంటింటికీ అందజేయనున్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి భక్తవత్సలం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కాపిరెడ్డి ఢిల్లీబాబురెడ్డి, కన్వీనర్లు భాస్కర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రఘురామయ్య, చంద్రబాబు, అశోక్, ధర్మారెడ్డి, తొట్టంబేడు సర్పంచ్ సుబ్బయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కేతినేని వెంగళరావు పాల్గొన్నారు.

ఐఎంఐ నూతన ప్రెసిడెంట్‌కు అభినందనలు



రాజేష్ మిట్టల్‌కు అభినందనలు తెలుపుతున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి

వరదయ్యపాళెం : ఇసుజు మోటార్స్ ఇండియా (ఐఎంఐ) ప్రెసిడెంట్‌గా నియమితులైన రాజేష్ మిట్టల్‌కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. ఆయన మిట్టల్‌కు పంపిన సందేశంలో, ప్రెసిడెంట్ నియామకం సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. తమ మధ్య వ్యాపార బంధాన్ని మెరుగుపరచడానికి కృషిచేయగలరని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐఎంఐ పురోగతికి తమ మద్దతు, సహాయాన్ని అందిస్తామన్నారు. ఆయన నాయకత్వంలో ఇసుజు ఉత్పత్తులు దేశీయ మార్కెట్‌లో, అలాగే విదేశాలలో అగ్రగామిగా ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు. నూతన పదవితో అన్ని విధాలా విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఐఎంఐకు సంబంధించి, భారత్ కార్యకలాపాలకు నాయకత్వం వహించే మొదటి భారతీయ సంతతికి చెందిన వ్యక్తి రాజేష్ మిట్టల్, ప్రస్తుతం ఇసుజు వియత్నాం కార్యకలాపాలకు హెడ్‌గా ఉన్న వటారు నకనోకు కొనసాగింపుగా అతను ఆ పదవిని పొందారు. మిట్టల్ ఫిబ్రవరి 2022లో ఇసుజు ఇంజనీరింగ్ బిజినెస్ సెంటర్ ఇండియా ప్రెసిడెంట్‌గా, ఇసుజు ఇండియాలో డిప్యూటీ ప్రెసిడెంట్‌గా టాప్ మేనేజ్‌మెంట్‌లో చేరారు. అప్పటి నుంచి వ్యాపార వృద్ధిపై దృష్టి సారించి, పలు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించినట్లు శ్రీసిటీ ఎండీ తెలిపారు.



జలవిహారం

కోదండరామస్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న తెప్పోత్సవాలు బుధవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం స్నపన తిరుమంజనం చేశారు. సాయంత్రం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి ఆలయం నుంచి రామచంద్ర పుష్కరిణికి ఊరేగింపుగా వేంచేశారు. తెప్పను అధిరోహించి విహరించారు. భక్తుల రామనామస్మరణల మధ్య తొమ్మిది చుట్లు విహరించి భక్తులకు కనువిందు చేశారు. ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ మోహన్ పాల్గొన్నారు.

- తిరుపతి కల్చరల్

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



పురపాలకసంఘ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



నాగలాపురంలో నివాళులర్పిస్తున్న నేతలు



బుచ్చినాయుడుకండ్రిగలో..



శ్రీకాళహస్తి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ...

శ్రీకాళహస్తి: పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాదిపాకుల కిరణ్, ఇర్ల మాధవయ్య, దయాకర్‌రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, శంకరయ్య, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి, సురేష్, సాయి పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఇన్‌చార్జి కమిషనర్ వెంకటరమణ, అధికారులు రవికాంత్, బాల చంద్రయ్య, సిబ్బంది అల్లూరయ్య, హుస్సేన్ తదితరులు జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పించారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు.

రేణిగుంట: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని దిగువమల్లవరంలో ఘన నివాళి అర్పించారు. ఆకాంక్ష సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు ఆధ్వర్యంలో మహిళలు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షురాలు భారతి, పాల్గొన్నారు.

పిచ్చాటూరు/బుచ్చినాయుడు కండ్రిగ: నాగలాపురం సచివాలయంలో రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, ఏఎంసీ డైరెక్టర్ అలగేశన్, పల్లికొండేశ్వరాలయం బోర్డు సభ్యుడు ఎస్ఎం సురేష్ నివాళి అర్పించారు. బుచ్చి నాయుడు కండ్రిగ బస్టాండ్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మల రాఘవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



రేణిగుంట: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మహిళలు



స్కౌట్స్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

ఘనంగా ముత్యాలమ్మ జాతర



ప్రత్యేకాలంకారంలో ముత్యాలమ్మ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధంగా ఉన్న వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం జాతర ఘనంగా నిర్వహించారు. రెండవరోజు అమ్మవారి ఎదుట పోతురాజు ముగ్గు వేసి శాంతి పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం గంగపెట్టెను పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి 7 గంటలకు రేణుకాదేవి ముగ్గు, కుంభం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అమ్మవారికి సారె సమర్పించారు. ఆయనకు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ పండితులు సారెను స్వీకరించి ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ముక్కంటి ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు మున్నా రమాప్రభ, సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీదేవి, పట్టణ ప్రముఖులు స్వర్ణమూర్తి, కంఠా ఉదయ్, పగడాల రాజు, మొగరాల గణేష్, సెన్నీరుకుప్పం శేఖర్, హరినాయుడు, పసల కుమారస్వామి, లక్ష్మీపతి, మణి, భాస్కర్ ముదిరాజ్, నరసింహులు, బాల గౌడ్, సునీల్, తేజ, సుధీర్, ప్రసాద్, ఆలయఅధికారులు తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న చైర్మన్ అంజూరు శ్రీనివాసులు